# రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడితో ప్రధాని సమావేశం

డిసెంబర్ 01, 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 1 డిసెంబర్ 2023న, UAEలో COP-28 సమిట్ సందర్భంగా రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ షావ్కత్ మిర్జియోయెవ్‌ను కలిశారు.

2. వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ఉజ్బెకిస్థాన్ పాల్గొన్నందుకు ప్రెసిడెంట్ మిర్జియోయెవ్‌కు ప్రధాని ధన్యవాదాలు తెలిపారు.

3. ఆరోగ్యం, విద్య, ఫార్మాస్యూటికల్స్ మరియు సాంప్రదాయ వైద్యం రంగాలలో విస్తృత శ్రేణి ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించడంపై ఇరువురు నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు. ఉజ్బెకిస్థాన్‌తో మన అభివృద్ధి భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు భారతదేశం మద్దతు ఉంటుందని కూడా ప్రధాన మంత్రి హామీ ఇచ్చారు.

**దుబాయ్**
**డిసెంబర్ 01, 2023**